పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, మే 10 (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఆయన జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడవు శుక్రవారం ముగిసినందున పార్లమెంట్ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్‌లను ఎక్సేంజ్ చేసుకొని ఈ నెల 12వ తేదీ నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్ నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్టు అందజేయాలని అన్నారు. సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు మధు, దామోదర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపరిటెండెంట్ దారా ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

'ఫ్లాగ్ మార్చ్'లో ఎస్పీ రోహిత్‌రాజు

మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, మే 10: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ నిర్భయంగా ఓటుహక్కుని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు అన్నారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌ను పురస్కరించుకుని శుక్రవారం కొత్తగూడెం సబ్‌డివిజన్‌లో పోలీస్ అధికారులు, సిబ్బంది 'ఫ్లాగ్ మార్చ్' నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని మార్కెట్ యార్డ్ నుంచి కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో ఎస్పీ పాల్గొని మాట్లాడారు. పోలింగ్‌కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ ఆర్.సతీశ్‌కుమార్, సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాజు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

కరకగూడెం: చిరుమల్ల ఆశ్రమ పాఠశాలలో బెడ్లను పరిశీలిస్తున్న పీవో

కరకగూడెం/ పినపాక, మే 10 : గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలను ఆదర్శం గా తీర్చిదిద్దాలని భద్రాచలం ఐటీడీవో పీవో ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కరకగూడెం, పినపాక మండలాల్లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు సెలవులు ఇచ్చినప్పటి నుంచి తరగతి గదులు, స్థానిక పరిసరాలను శుభ్రంగా ఉంచకపోవడంపై ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతిరోజు పాఠశాలలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోస్త్ జిల్లాసహాయ కేంద్రం ప్రారంభం

లక్ష్మీదేవిపల్లి, మే 10: పట్టణంలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో దోస్త్ జిల్లా సహాయ కేంద్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ హవీలా శుక్రవారం ప్రారంభించారు. దోస్త్ నమోదు ప్రక్రియలో ఏమైనా సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే కళాశాలలోని జిల్లా సహాయ కేంద్రంలో పరిష్కారం పొందవచ్చునని అన్నారు. డిగ్రీ కాలేజీలో సీట్ల భర్తీ కోసం మే 6 నుంచి దోస్త్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఈ ప్రవేశ పరీక్ష మూడు విడతల్లో జరుగుతుందన్నారు. మే 6 నుంచి 25వ తేదీ వరకు మొదటివిడత, జూన్ 4 నుంచి 13వ తేదీ వరకు రెండోవిడత, జూన్ 19 నుంచి 25వ తేదీ వరకు మూడోవిడత రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇందుకోసం విద్యార్థులు ఆధార్‌కార్డు నంబర్, మొబైల్ నంబర్‌తో అనుసంధానమై ఉండాలని, రిజిస్ట్రేషన్ కోసం పదో తరగతి మెమో, ఇంటర్ హాల్‌టికెట్, కుల ఆదాయ ధ్రువపత్రాలు, మూడు నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్, ఫొటోలు తీసుకురావాలని, మరింత సమాచారం కోసం 9948175606, 7386208513, 9440185752 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఎంపీ అభ్యర్థి కవిత కారు తనిఖీ

కారును తనిఖీ చేస్తున్న అధికారులు

టేకులపల్లి, మే 10: మండలంలోని బొమ్మనపల్లి సమీపంలో కారుకొండ క్రాస్ రోడ్ ఎస్ఎస్‌టీ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ప్రయాణిస్తున్న కారును ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. వారికి కవిత పూర్తిగా సహకరించారు.

ఉరుములబండలో వైద్య శిబిరం

అశ్వారావుపేట రూరల్, మే 10: మండలంలోని ఉరుములబండలో శుక్రవారం వైద్య శిబిరాన్ని వినాయకపురం పీహెచ్‌సీ డాక్టర్ రాందాసు నాయక్ నిర్వహించారు. స్థానిక నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు, తాండ్ర యుగంధర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

అశ్వారావుపేట, మే 10: మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ ఎమ్ఎల్-మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకుడు కంగాల కల్లయ్య ప్రజలను కోరారు. నరేంద్ర మోధీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ళుగా ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నదని ఆరోపించారు. మండలంలోని కావడిగుండ్ల గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచార సమావేశంలో మాట్లాడుతూ.. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు బీజేపీ అమ్మేస్తున్నదని విమర్శించారు. నాయకులు వాసం బుచ్చిరాజు, కంగాల వెంకటేష్, బాడిస లక్ష్మణరావు, భూలక్ష్మి, పోతురాజు, సత్యం, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పాల్వంచ రూరల్ : కేటీపీఎస్ గేటు వద్ద బీఆర్ఎస్ నాయకుల ప్రచారం, అశ్వారావుపేట రూరల్: సుద్దగోతులగూడెంలో..,దుమ్ముగూడెం: కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

నాడు సంక్షేమం.. నేడు సంక్షోభం
ఆలోచించి ఓటేయండి

అప్పుడేమో- సాగు సస్యశ్యామలం.. ఇప్పుడేమో- కరువు ఛాయలు
నాడు- కరెంటు పోతే వార్త.. నేడు- కరెంటు ఉంటే వింత
ఆనాడు- సాగు సంబురం.. ఈనాడు- సాగు దయనీయం
బీఆర్ఎస్‌ది చేతల ప్రభుత్వం.. కాంగ్రెస్‌ది మాటల ప్రభుత్వం
కేసీఆర్ పాలనలో సంక్షేమం.. రేవంత్ పాలనలో సంక్షోభం

ఖమ్మం, మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు సాగిస్తున్న ప్రచారంలో పై అంశాలు చర్చనీయాంశాలుగా మారుతున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల్లో రైతులకు రుణ మాఫీ, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం, కౌలు రైతులకు పెట్టుబడి సాయం, వరి పంటకు బోనస్, పంట పెట్టుబడి సాయం ఎకరానికి రూ.15వేలు, ప్రతి మహిళ కు రూ.2500 తదితర హామీలు ఏమయ్యాయో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటూ, కాంగ్రెసోళ్లను నిలదీయాలంటూ, ఆ పార్టీకే మళ్లీ ఎందుకు ఓట్లు వేయాలో ఆలోచించాలంటూ ప్రజలను బీఆర్ఎస్ నాయకులు చైతన్యవంతం చేస్తున్నారు. బీఆర్ఎస్ అందించిన సంక్షేమ పాలన కావాలో, కాంగ్రెస్ సాగిస్తున్న సంక్షోభ పాలన కావాలో తేల్చుకోవాలంటూ ప్రజల మధ్యన చర్చ లేవనెత్తుతున్నారు. 'ఓటు విలువైనది-బలమైనది. బాగా ఆలోచించండి-భవితను మార్చుకోండి' అని పిలుపునిస్తూ ప్రచారం సాగిస్తున్నారు.

నామా నాగేశ్వరరావును గెలిపించాలని..

చండ్రుగొండ, మే 10: బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మండలవ్యాప్తంగా ప్రచారం చేశారు. భూపతి రమేష్, అజ్మీర రమేష్, ఇస్లావత్ వెంకన్న, కంపసాటి శివ, భూక్యా భద్రు, మందా అనిల్, కాకటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, మే 10: బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మండలవ్యాప్తంగా ప్రచారం చేశారు. బోయినపల్లి సుధాకర్‌రావు, వద్ది వెంకటేష్, బోయిన పల్లి గోపీనాథ్, ఉప్పతల శ్రీను, మానికల వెంకటేష్, నూనె చంటి, లక్ష్మణ్, వెంకట రామయ్య, కిరణ్ పాల్గొన్నారు.

దమ్మపేట, మే 10: మండలంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం సాగించారు. రావు జోగేశ్వరావు, పర్వతనేని రామకృష్ణ, దొడ్డా రమేష్, సోయం వీరబద్రం, పర్వతనేని ప్రభాకరరావు, కూకలకుంట రవి, నరేంద్ర, సోయం శ్రీను, దొడ్డా శ్రీనివాసరావు, వెంపటి భరత్‌కుమార్, వాడపల్లి ఏసు, మాగంటి మల్లేశు, కొలికిపోగు రాముడు, కుర్సం రాజు, తంగెలముడి పోలయ్య, పర్వతనేని జ్యోతిర్మయి, బోస్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, మే 10: మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. బిర్రం వెంకటేశ్వరరావు, తాండ్ర యుగంధర్, యాట్ల మహేశ్వర రెడ్డి, వన్నం బాబురావు, వీర్నాల బ్రహ్మం, బడపాటి సత్యనారాయణ, మైదుకూరు నాగమహేశ్వరావు, మిండా శ్రీను, బైటా ధర్మరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం టౌన్, మే 10 : నామా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్, మే 10 : మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు కొత్తగూడెం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు.మిట్టపల్లి కిరణ్, నేగేష్, మౌలా, నరసింహ, లక్ష్మణ్, భీమ్ శంకర్, సాగర్, ప్రశాంత్, బొమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్, మే 10 : పాల్వంచలోని కేటీపీఎస్ గేటు వద్ద డ్యూటీలకు వెళ్లే కార్మికులను బీఆర్ఎస్ నాయకులు ఓట్లు అభ్యర్థించారు. నామా కృష్ణయ్య, వనమా రాఘవ, రమణమూర్తి, మధు, దాసరి నాగేశ్వరావు, సింధు తపస్వి పాల్గొన్నారు.

చుంచుపల్లి, మే 10 : బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం బాబూక్యాంప్ ఎంపీటీసీ, టీబీజీకేఎస్ నేత కూసన వీరభద్రం ప్రచారం చేశారు. ఎల్దండి సదా మోహన్, ఎలుక చందర్, టి.శివ, రవి, నవీన్, దీపక్, ఫణి, యోగానందం, పి.లలిత, జుబేదా, రుబీనా, మున్నీ, కళావతి పాల్గొన్నారు.

మాలోత్ కవితను గెలిపించాలని..

బూర్గంపహాడ్/సారపాక, మే 10: మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాయకులు శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలో విస్తృతంగా ప్రచారం చేశారు. బూర్గంపహాడ్ పంచాయతీలోని ఉపాధి కూలీల కలిసి ఓట్లు అర్థించారు. నమూనా బ్యాలెట్‌తో ప్రచారం సాగించారు. బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీష్, గోనెల నాని, తోకల సతీష్, సాధిక్ పాషా, భూపెల్లి నర్సింహారావు, కెవి.రమణ, మందాప్రసాద్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కొనకంచి శ్రీను, బెజ్జంకి కనకాచారి, చుక్కపల్లి బాలాజీ, చల్లకోటి పూర్ణ, పంగి సురేష్, లక్ష్మిచైతన్యరెడ్డి, బ్రిట సాయి బాబా, రంజిత్, తుపాకుల రవికుమార్, తిరుపతి ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం, మే 10: భద్రాచలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. రావులపల్లి రాంప్రసాద్, ఆకోజు సునీల్, పడిసిరి శ్రీనివాస్, కాపుల సూరిబాబు, పట్టాభి, నర్సింహులు, సీతామహాలక్ష్మి, రమాదేవి, శివ, అపాప్రావు, దానియేలు, ప్రదీప్, నర్సమ్మ, పూజల లక్ష్మి పాల్గొన్నారు.

పినపాక, మే 10: బీఆర్ఎస్ శ్రేణులు మండలంలో ప్రచారం నిర్వహించారు. నాయకులు కాయం శేఖర్ పాల్గొన్నారు.

టేకులపల్లి, మే 10: టేకులపల్లిలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. బోడ బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం, మే 10: మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు శుక్రవారం ప్రచారం చేశారు. సూదిరెడ్డి సులక్షణ, కోడి అమరేందర్, కంచుగట్ల వీరభద్రం, మర్రి మల్లారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, వెన్న అశోక్‌కుమార్, సూదిరెడ్డి గోపిరెడ్డి, గద్దల రామకృష్ణ, మంగళగిరి రామకృష్ణ, రాసాల రమేష్, చావా రాఘవులు, గొల్లినేని గణేష్, మేడవరపు సుధీకర్, కమటం ఎల్లయ్య, రాగం సత్యం, మామిడి శ్రీను, పాటి మన్మధరెడ్డి, పసుల శివకృష్ణ, పోతురాజు ముత్తయ్య, రాసాల నరేష్, మందా హుస్సేన్, మంద్రు నర్సింహారావు, రెడ్డిరాజుల సైదులు, కేసుపాక నగేష్, రామగిరి భాస్కర్ పాల్గొన్నారు.

దుమ్ముగూడెం, మే 10: మండలంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. అన్నె సత్యనారాయణమూర్తి, సాగి శ్రీనివాస రాజు, అపకా వీర్రాజు, శ్రీను పాల్గొన్నారు.

టేకులపల్లి: ఓటర్లకు ఈవీఎం చూపుతున్న నాయకులు, కొత్తగూడెం టౌన్: ప్రచారం చేస్తున్న భూక్యా విజయలక్ష్మి, బూర్గంపహాడ్: వేపలగడ్డలో.., చండ్రుగొండ: రావికంపాడులో..

గంజాయి మత్తులో వీరంగం

తల్లిదండ్రులను గాయపర్చిన సైకో

రామవరం, మే 10 : గంజాయి మత్తులో ఓ వ్యక్తి తన తల్లిదండ్రులను గాయపర్చిన ఘటన చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ తిలక్‌నగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. గంజాయికి బానిసైన లోద్ రమేశ్ తనకు చికెన్ వండిపెట్టలేదని తల్లిదండ్రులు శ్యాంలాల్, రాంబాయిని విచక్షణారహితంగా పైపుతో తలపై మోది గాయపర్చాడు. వారి అరుపులు విన్న స్థానికులు అక్కడికి చేరుకొని టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. తల్లి రాంబాయి పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. నిందితుడు గతంలో అనేకమార్లు గంజాయి మత్తులో తల్లిదండ్రులు, స్థానికులపై దాడికి పాల్పడ్డాడు. ఈవిధంగా గంజాయి మత్తులో తిరుగుతున్న వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

డబ్బు పంపిణీలో తేడాలొచ్చి.. కాంగ్రెసోళ్లు కొట్లాడుకున్నారు

అశ్వారావుపేట, మే 10: ఓటర్లకు డబ్బు పంపిణీ విషయంలో కాంగ్రెసోళ్ల మధ్య తేడాలొచ్చాయి. ఇది వారి మధ్య కొట్లాటకు దారితీసింది. అశ్వారావుపేటలోని ఓటర్లను కొనేందుకు కాంగ్రెస్‌లోని ఒక వర్గం నాయకులు శుక్రవారం డబ్బు పంపిణీ మొదలుపెట్టారు. కాంగ్రెస్ పార్టీకే చెందిన మరో వర్గం నాయకుడికి అనుచరుడిగా ఉన్న వ్యక్తి ఇంటికి వెళ్లారు. ఆ ఇంట్లోని మహిళ.. తమ ఓట్లకు డబ్బు తీసుకుంది. పక్క వీధిలో ఉంటున్న వేరొక కుటుంబంలోని వారి ఓట్ల స్లిప్పులను చూపించి డబ్బులు అడిగింది. తమ వద్దనున్న జాబితాలో పేర్లు ఉన్న వారికి మాత్రమే ఇస్తున్నామని, ఆ స్లిప్పుల్లోని వ్యక్తులు ఉంటున్న వీధికి మరో బృందం వెళ్తుందని, వారే డబ్బు ఇస్తారని చెప్పారు. ఈ సమాధానంతో ఆ మహిళ అసహనానికి, ఆగ్రహానికి లోనైంది. ''కొందరికే డబ్బులు ఇచ్చి, అందరికీ ఇచ్చినట్లుగా చెప్పి స్వాహా చేస్తారా...?'' అంటూ నిలదీసింది. ఇది వారి మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. ఇంతలో చుట్టుపక్కల జనం పోగయ్యారు. కొద్దిసేపటి తర్వాత ఆ మహిళ భర్త వచ్చి, డబ్బు పంచుతున్న కాంగ్రెస్ నాయకులతో వాదనకు దిగాడు. అలా ఇరు పక్షాల వాళ్లు గొడవ పడుతూనే భగత్ సింగ్ సెంటర్ వరకు వచ్చారు. అక్కడ వారు పరస్పర దాడికి దిగారు. వారిని మిగతా నాయకులు విడదీసి, కాంగ్రెస్‌కు చెందిన మండల స్థాయి నాయకుడి ఇంటికి తీసుకెళ్లారు. కాంగ్రెస్‌లోని రెండు వర్గాలకు చెందిన వారి మధ్య జరిగిన ఈ గొడవపై స్పందించేందుకు ఆ పార్టీ నాయకులు నిరాకరించారు.

సొంతగూటికి ఆదూరి రవి

బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న దిండిగల

ఇల్లెందు రూరల్, మే 10 : తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన ఆదూరి రవి కాంగ్రెస్ పార్టీని వీడి తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. శుక్రవారం బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్, సిలివేరు సత్యనారాయణల సమక్షంలో ఆదూరి రవి, మరికొంత మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు రంగనాథ్, పరుచురి వెంకటేశ్వర్లు, పీవీ కృష్ణారావు, ఎస్‌కే అబ్దుల్ బాబు, యువజన నాయకులు గిన్నారపు రాజేష్, రాచపల్లి శ్రీనివాస్, మునగంటి శివ పాల్గొన్నారు.

రామయ్యకు స్వర్ణభద్రకవచ అలంకరణ

భద్రాచలం, మే 10: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారు శుక్రవారం స్వర్ణభద్రకవచాలతో భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యకల్యాణ మండపంలో స్వామివారి నిత్య కల్యాణం జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, ఆశీర్వచనం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

పాల్వంచ రూరల్, మే 10 : పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రీకనకదుర్గ అమ్మవారికి శుక్రవారం అర్చకులు పంచామృతాభిషేకం ఘనంగా జరిపారు. అమ్మవారికి ఇష్టమైన పసుపు, కుంకుమ, గాజులు, ఒడిబియ్యం సమర్పించారు. పూజల్లో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మంతపురి రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాల్వంచ, మే 10 : పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇందిరానగర్ కాలనీ, వనమా హిల్స్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. నారకట్ల రాజశేఖర్, దరిమెళ్ల మురళీకృష్ణ, బచ్చల శ్రీను, ముత్యాలు, అబ్బాస్, సమ్మక్క, నాగమణి, భాగ్యమ్మ, అనూష, ప్రదీప్, స్రవంతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

పర్ణశాల, మే 10 : దుమ్ముగూడెం మండలం ప్రగళపల్లి పంచాయతీ బైరాగులపాడు గ్రామంలోని శ్రీ భునీలసమేత సకంటహర వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున ఐదు గంటల నుంచి సుప్రభాత సేవ, నంతరం స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నిర్భయంగా ఓట్లు వేయాలి

అన్నపురెడ్డిపల్లి, మే 10: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓట్లు వేయాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ కోరారు. మండలంలోని ఎర్రగుంట గ్రామస్తులతో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. పోలింగ్ నిర్వహణకు పటిష్ట బందోబస్తు చేపట్టామన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన

పాల్వంచ రూరల్, మే 10: ఓటుహక్కు కలిగిన విద్యార్థులు ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లోని తమ కుటుంబ సభ్యులకు ఓటు గురించి వివరించి అందరూ ఓటును సద్వినియోగం చేసుకునేలా చూడాలని డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నప్పయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారికి రక్తదానం

కొత్తగూడెం అర్బన్, మే 10 : బిల్డింగ్‌పై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలపాలైన సారపాకకు చెందిన చిన్నారి మానసవి దుర్గకు హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ సభ్యులు రక్తదానం చేశారు. రామవరానికి చెందిన ఫౌండేషన్‌ను బాధితులు సంప్రదించగా వారు వెంటనే స్పందించి కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారికి ఫౌండేషన్ సభ్యుడు ప్రియతం రక్తదానం చేశాడు.

సీపీఐ నాయకుడు నర్సయ్య మృతి

రామవరం, మే 10 : సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బందెల నర్సయ్య అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతిచెందారు. మృతదేహాన్ని ఆయన స్వగృహం రుద్రంపూర్‌కు తరలించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు బందెల మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళి అర్పించారు. కన్నీటి వీడ్కోలుతో అంత్యక్రియలు పూర్తిచేశారు. కొత్తగూడెం ప్రాంతంలో పార్టీ విస్తరణకు ఎనలేని కృషి చేశారని, సింగరేణి వర్కర్స్ యూనియన్ నాయకుడిగా, ప్రజా నాయకుడిగా దళిత సంఘం నాయకుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ సేవకే అంకితమయ్యారని కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్యక్రమంలో మల్లికార్జున్, సంతోష్, విశ్వనాథం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

సీపీ బాట దళ కమాండర్‌కు మూడేళ్లు జైలు

ఇల్లెందు రూరల్, మే 10 : ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన సీపీ బాట దళ కమాండర్ బోగి భద్రయ్యకు ఇల్లెందు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి కీర్తి చంద్రకరెడ్డి మూడేళ్లు జైలుశిక్షతోపాటు రూ. 10 వేల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు ఇచ్చారు. 2018లో కొమరారంలోని సెంటర్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా భద్రయ్య ఆటో దిగి పారిపోతుండగా నాడు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్ పట్టుకొని తనిఖీ చేశారు. అతని వద్ద రివాల్వర్ దొరికింది. నేరస్తుడికి శిక్ష పడేందుకు కృషి చేసిన పీపీ శ్రీనివాస్, రచిత, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, గుండాల సీఐ రవీందర్, దారం సురేష్, సీఐ, ఎస్సై ప్రవీణవకుమార్, సోమేశ్వరరాలను ఎస్పీ అభినందించారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

అశ్వారావుపేట, మే 10: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన గుజరాత్ రాహుల్ దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం ఆ